క్లుప్తంగా

నకిలీ విత్తనాలు అమ్మితే చర్యలు తప్పవు



రైతు ఉత్పత్తి కేంద్రంలో విత్తనాల నమూనాలు సేకరిస్తున్న ఏఓ బాల్‌రెడ్డి

చిలప్‌చెడ్(నర్సాపూర్): ఫర్టిలైజర్ దుకాణాలలో నకిలీ విత్తనాలు అమ్మితే చర్యలు తప్పవని చిలప్‌చెడ్ మండల వ్యవసాయాధికారి బాల్‌రెడ్డి అన్నారు. సోమవారం ఆయన చిలప్‌చెడ్ మండలం ఫైజాబాద్‌లోని రైతు ఉత్పత్తి కేంద్రాన్ని తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్రంలోని విత్తనాలు, స్టాక్ పరిశీలించడంతో పాటు, రికార్డులు తనిఖీ చేశామన్నారు. ఈ కార్యక్రమంలో రైతు ఉత్పత్తి కేంద్రం నిర్వాహకుడు యాసిన్ పాల్గొన్నాడు.

సర్పంచ్‌కు వంటేరు పరామర్శ



సర్పంచ్‌ను పరామర్శిస్తున్న వంటేరు ప్రతాప్‌రెడ్డి

మనోహరాబాద్(తూప్రాన్): మనోహరాబాద్ మండలంలోని కూచారం సర్పంచ్ జక్కిడి నరేందర్ రెడ్డి మాతృవియోగం కావడంతో ఆయన్ను రాష్ట్ర ఫారెస్ట్ డెవలప్‌మెంట్ చైర్మన్ వంటేరు ప్రతాప్‌రెడ్డి పరామర్శించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్‌ల ఫోరం వర్కింగ్ ప్రెసిడెంట్ మహిపాల్‌రెడ్డి, మండల బీఆర్ఎస్ అధ్యక్షుడు పురం మహేష్, పురం రవి, చంద్రశేఖర్, దాసరి నరేష్, లక్ష్మీనర్సింలుగౌడ్, రాంరెడ్డి, సర్పంచ్ నాగభూషణం తదితరులు పాల్గొన్నారు.

కష్టపడి చదవాలి



విద్యార్థులకు అవగాహన కల్పిస్తున్న ఎస్ఐ శివప్రసాద్‌రెడ్డి

కౌడిపల్లి(నర్సాపూర్): విద్యార్థులు ఆకర్షణలకు లోనుకాకుండా లక్ష్యాన్ని చేరుకునేందుకు ఇష్టంతో కష్టపడి చదవాలని కౌడిపల్లి ఎస్ఐ శివప్రసాద్‌రెడ్డి తెలిపారు. సోమవారం మండల కేంద్రమైన కౌడిపల్లి ఉన్నత పాఠశాలలో పోలీస్ కళాబృందం సైబర్‌క్రైం, షీటీం, విద్యార్థుల భవిష్యత్తు తదితర అంశాలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ విద్యార్థులు శ్రద్ధగా చదివి అభివృద్ధి చెందాలన్నారు. సెల్‌ఫోన్ వాడేటప్పుడు జాగ్రత్తగా ఉండాలన్నారు. ఆన్‌లైన్ మోసాలు ఎక్కువగా జరుగుతున్నాయని ఫోన్‌లో ఎలాంటి లింకులు ఓపెన్ చేయొద్దన్నారు. ఈ కార్యక్రమంలో హెచ్ఎం రాధాకిషన్, పోలీస్ కళాబృందం సభ్యులు సురేందర్, జనార్దన్, ఇస్తాక్, విఠల్, షీటీం ప్రతినిధి శ్రీనివాస్ పాల్గొన్నారు.

స్పోర్ట్స్ స్కూల్‌కు విద్యార్థుల ఎంపిక

కౌడిపల్లి(నర్సాపూర్): స్పోర్ట్స్ స్కూల్‌లో 4, 5వ తరగతిలో ప్రవేశాలకోసం సోమవారం కౌడిపల్లి ఉన్నత పాఠశాల ఆవరణలో విద్యార్థుల ఎంపిక ప్రక్రియను డీపీ రమేష్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఇందులో అక్షర, గౌతమి, ప్రేంకుమార్, రఘువర్మ, శ్రీకాంత్, సుకాంత్ జిల్లా స్థాయికిఎంపికయ్యారు. ఈ కార్యక్రమంలో పీఈటీలు రాజేందర్, మహిపాల్, క్రిష్ణ, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ఆన్‌లైన్ క్విజ్‌లో పాల్గొనాలి

కౌడిపల్లి(నర్సాపూర్): వెల్మకన్న ఉన్నత పాఠశాల విద్యార్థులకు రాజీవ్‌గాంధీ ఆన్‌లైన్ క్విజ్‌లో పాల్గొనాలని సోమవారం ఎన్ఎస్‌యూఐ నాయకులు వడ్ల సతీష్‌కుమార్ అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులందరూ రాజీవ్‌గాంధీ ఆన్‌లైన్ క్విజ్‌పోటీలో పాల్గొని పాఠశాల సత్తా చాలన్నారు. ఈ సందర్భంగా క్విజ్ పోస్టర్ ఆవిష్కరించారు. అనంతరం మధ్యాహ్న భోజనం తనిఖీ చేశారు. సురేష్, ఉపాధ్యాయుడు పాల్గొన్నారు.

సీసీ రోడ్డు నిర్మాణ పనులు ప్రారంభం

వెల్దుర్తి(తూప్రాన్): ధర్మారం గ్రామంలో రూ.8 లక్షల ఎన్ఆర్ఈజీఎస్ నిధులతో సీసీ రోడ్డు పనులను జెడ్పీటీసీ రమేష్ గౌడ్ సోమవారం ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు భూపాల్ రెడ్డి, సర్పంచ్ శంకర్ రెడ్డి, సత్యం గౌడ్, నరసింహారెడ్డిలు తదితరులు పాల్గొన్నారు.

అక్రమ నిర్మాణాల కూల్చివేతలపై ఆగ్రహం

- రెండింటిలో ఒకటి కూల్చడంపై మండిపాటు
- ఎంపీపీని నిలదీసిన సభ్యుడు



మాట్లాడుతున్న ఎంపీడీఓ ఉమాదేవి



హాజరైన సభ్యులు, అధికారులు

రామాయంపేట(మెదక్): రామాయంపేట ఎంపీపీ కార్యాలయం ఆవరణలో అక్రమంగా నిర్మించిన రెండు దుకాణాల కూల్చివేత విషయమై సోమవారం జరిగిన సర్వసభ్య సమావేశంలో తీవ్ర స్థాయిలో గొడవ జరిగింది. లక్ష్మాపూర్ ఎంపీటీసీ నాగులు మాట్లాడుతూ అక్రమంగా నిర్మించిన రెండు దుకాణాల్లో ఒకటి మాత్రమే కూల్చి, రెండోది ఎందుకు కూల్చలేదని ఎంపీపీ భిక్షపతిని నిలదీశారు. దీంతో ఎంపీపీ సరైన సమాధానం ఇవ్వకుండా యిష్టం వచ్చినట్లు చేసుకుంటునని ఎంపీపీ పేర్కోవడంతో ఇద్దరి మధ్య తీవ్రస్థాయిలో గొడవ జరిగింది. ఈ విషయమై ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లి చర్యలు తీసుకుంటామని ఎంపీడీఓ ఉమాదేవి పేర్కొన్నారు. మండల సమావేశాలకు పలు శాఖల అధికారులు హాజరుకావడంలేదని, దీంతో ఆయా శాఖల్లో జరుగుతున్న పనులు తమ దృష్టికి రావడంలేదని ఎంపీటీసీ నాగులు ఆరోపించారు. మన ఊరు–మన బడి క్రింద మండలంలో 18 పాఠశాలలకు నిధులు మంజూరు కాగా, పనులు నత్తనడకన కొనసాగుతున్నాయని నోడల్ అధికారి శ్రీనివాస్ పేర్కొన్నారు. ఝాన్సిలింగాపూర్ స్కూలులో ఉపాధ్యాయుల కొరత ఉందని సర్పంచ్ పంబాల జ్యోతి సభ దృష్టికి తీసుకొచ్చారు. శివ్వాయపల్లిలో పంచాయతీ భవన నిర్మాణానికిగాను కరెంటు వైర్లు అడ్డుగా వస్తున్నాయని వాటిని తొలగించాలని సర్పంచ్ రామస్వామి విజ్ఞప్తిచేశారు. చాలా గ్రామాల్లో పొద్దంతా స్ట్రీట్ లైట్లు వెలుగుతూనే ఉన్నాయని, ఈ షయమై ప్రజా ప్రతినిధులు చర్యలు తీసుకోవాలని ఆశాఖ ఏఈ పెంట్యానాయక్ సూచించారు. వైకుంఠధామాలకు విద్యుత్ సరఫరాకోసం డీడీలు చెల్లించి ఏళ్లు గడుస్తున్నా కనెక్షన్ ఇవ్వడంలేదని కిషన్ తండా సర్పంచ్ సుభాశ్ వాపోయారు. పంచాయత్ రాజ్ శాఖ ఏఈ విజయకుమార్ మాట్లాడుతూ మండలపరిధిలో పలు గ్రామాల్లో కమ్యూనిటీ హాళ్ల నిర్మాణానికి, ఐదు పంచాయతీ భవన నిర్మాణాలకు నిధులు మంజూరయ్యాయన్నారు. సుతారిపల్లిలో కొనసాగుతున్న బెల్ట్‌షాపులతో గ్రామస్తులు ఇబ్బందులు పడుతున్నారని సర్పంచ్ రాగి సంధ్య ఆరోపించారు. దీంతో ఈ విషయంపై చర్యలు తీసుకుంటామని ఎక్సైజ్ ఎస్ఐ సిద్ధార్థ పేర్కొన్నారు. ఎంపీడీఓ ఉమాదేవి మాట్లాడుతూ నూతనంగా మంజూరైన పంచాయతీ భవనాల నిర్మాణ పనులు త్వరితగతిన ప్రారంభించాలని సూచించారు. వర్షకాలంలో గ్రామాల్లో తాగునీరు కలుషితం కాకుండా వాటర్‌ట్యాంక్‌లు క్లోరినేషన్ చేయించాలని ఆమె సూచించారు.

'గృహలక్ష్మి' పథకంతో పేదలకు ఇళ్లు

పాపన్నపేట(మెదక్): గూడు లేని పేదలకు గృహలక్ష్మి పథకంతో ఇళ్లు కట్టుకోవడానికి రూ.3 లక్షల ఆర్థిక సహాయం అందించనున్నట్లు మెదక్ ఎమ్మెల్యే పద్మాదేవేందర్ రెడ్డి అన్నారు. సోమవారం ఆమె మండల పరిధిలోని కుర్తివాడలో పాఠశాల, పశువైద్యశాల, భవనాల ప్రారంభోత్సవంతో పాటు కొత్తపల్లిలో పలు అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టారు. ఈ సందర్భంగా కుర్తివాడలో ఆమె మాట్లాడుతూ బీఆర్ఎస్ ప్రభుత్వం బంగారు తెలంగాణ దిశగా అడుగులు వేస్తుందన్నారు. విద్య, వైద్య రంగాలకు, ప్రాధాన్యత ఇస్తూ మహిళల శ్రేయస్సు కోసం నిరంతరం కృషి చేస్తుందన్నారు. అన్ని పాఠశాలల్లో డిజిటల్ బోర్డులు, అదనపు గదులు, ఫర్నీచర్, కంప్యూటర్ ల్యాబ్‌లు ఏర్పాటు చేస్తుందన్నారు. అంగన్‌వాడీల్లో చిన్నారులకు పోషకాహారాన్ని అందిస్తు, మెరుగైన విద్యను అందిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా పశు వైద్య అధికారి, వైస్ ఎంపీపీ విష్ణువర్ధన్ రెడ్డి, సర్పంచ్ ప్రవంతి, శ్రీనివాస్, సర్పంచ్‌ల సంఘం అధ్యక్షుడు జగన్, కో ఆప్షన్ సభ్యులు గౌస్, సర్పంచ్‌లు లింగారెడ్డి, వెంకట్ రాములు, నాయకులు బాలాగౌడ్ పాల్గొన్నారు.



కుర్తివాడలో ఉన్నతపాఠశాల భవనాన్ని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే పద్మాదేవేందర్‌రెడ్డి

పేట మండల అభివృద్ధికి ప్రత్యేక కృషి

నారాయణఖేడ్ ఎమ్మెల్యే భూపాల్‌రెడ్డి

పెద్దశంకరంపేట: మండల అభివృద్ధికి ప్రత్యేక కృషి చేస్తున్నట్లు నారాయణఖేడ్ ఎమ్మెల్యే భూపాల్‌రెడ్డి అన్నారు. సోమవారం పేటలో బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు మురళిపంతులు జన్మదినం సందర్భంగా ఎమ్మెల్యే పూలమాల, శాలువా కప్పి సన్మానించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ అన్ని గ్రామాలు అభివృద్ధిలో ముందుకు వెళ్తున్నాయన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ జంగం శ్రీనివాస్, ఎంపీటిసిల ఫోరం అధ్యక్షుడు దత్తు, సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షుడు కుంట్ల రాములు, ఆర్ఎస్.సంతోష్, వైస్ఎంపీపీ లక్ష్మీరమేష్, రైతుబంధు అధ్యక్షుడు సురేష్‌గౌడ్, ఎంపీటీసీ వీణసు భాష్‌గౌడ్, పున్నయ్య, తదితరులు పాల్గొన్నారు.



బీఆర్ఎస్ అధ్యక్షుడిని సన్మానిస్తున్న ఎమ్మెల్యే భూపాల్‌రెడ్డి

రేగోడ్‌ను సంగారెడ్డి జిల్లాలో కలపాలని వినతి

రేగోడ్(మెదక్): రేగోడ్ మండలాన్ని సంగారెడ్డి జిల్లాలో కలపాలని డిమాండ్ చేస్తూ కాంగ్రెస్ సోమవారం కలెక్టర్ రాజర్షిషాను కలిసి వినతిపత్రాన్ని అందజేశారు. రేగోడ్‌వాసులు మెదక్‌లో ఉండటం వల్ల పడుతున్న ఇబ్బందులను కలెక్టర్‌కు వివరించినట్లు పీసీసీ సభ్యుడు మున్నూరు కిషన్, మండల అధ్యక్షుడు ఎస్.దిగంబర్‌రావ్, జెడ్పీటీసీ యాదగిరి, కో ఆప్షన్ సభ్యుడు చోటుమియా తెలిపారు. గతంలో రేగోడ్‌ను సంగారెడ్డి జిల్లాలో కలిపినట్లుగా గెజిట్ విడుదల చేశారని, రాత్రికి రాత్రే మళ్లీ గెజిట్ నోటీస్‌ను మార్చేసి సంగారెడ్డి జిల్లాలోనే ఉంచేశారని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ అధ్యక్షుడు శంకరప్ప, మండల ఉపాధ్యక్షుడు గున్న సంగమేశ్వర్, ఎంపీటీసీల ఫోరం మండల అధ్యక్షుడు నాగిరెడ్డి, ఎస్టీసెల్ జిల్లా అధ్యక్షుడు పీర్యానాయక్, పీఏసీఎస్ డైరెక్టర్ నాగేందర్‌రావ్ కులకర్ణి, జగిర్యాల, పోచారం సర్పంచ్‌లు నర్సింహులు, సునీల్ కుమార్, మాజీ సర్పంచ్ గంజి సంగమేశ్వర్, సాయిలు, వెంకట్రామ్‌రెడ్డి, స్వామి, కుమార్ తదితరులు ఉన్నారు.



కలెక్టర్‌కు వినతిపత్రం అందజేస్తున్న కాంగ్రెస్ నాయకులు

సీఎంఆర్ఎఫ్ చెక్కు పంపిణీ



చెక్కు అందజేస్తున్న ఎమ్మెల్యే మదన్‌రెడ్డి

కౌడిపల్లి(నర్సాపూర్): వెంకట్రావ్‌పేట గ్రామానికి చెందిన ఉప్పరి దుర్గమ్మకు రూ.36వేలు సీఎం రిలీఫ్‌ఫండ్ చెక్కు మంజూరు కావడంతో ఎమ్మెల్యే మదన్‌రెడ్డి సోమవారం అందచేశారు. రాష్ట్ర ప్రభుత్వం అన్నివర్గాల ప్రజలను ఆదుకుంటుందన్నారు. ఈ కార్యక్రమంలో సలీం తదితరులు పాల్గొన్నారు.

బీజేపీ బలోపేతానికి కృషి చేయాలి



సమావేశంలో శరవణ సెల్వం

నర్సాపూర్ రూరల్: గ్రామ స్థాయిలో బీజేపీ బలోపేతానికి ప్రతి కార్యకర్త కృషి చేయాలని తమిళనాడుకు చెందిన పార్టీ విస్తారక్ శరవణ సెల్వం పిలుపునిచ్చారు. సోమవారం మండలంలోని అవంచ శక్తి కేంద్రంలో నర్సాపూర్ నియోజకవర్గ కన్వీనర్ వాలుదాస్ మల్లేష్ గౌడ్ అధ్యక్షతన బీజేపీ కార్యకర్తల సమావేశంలో మాట్లాడారు. ఈ సమావేశంలో మండల ప్రధాన కార్యదర్శి నగేష్ గౌడ్, బీజేవైఎం ప్రధాన కార్యదర్శి శ్యామ్ గౌడ్, విక్రమ చారి తదితరులు పాల్గొన్నారు

కొల్చారం(నర్సాపూర్): బీజేపీ బలోపేతమే లక్ష్యంగా ప్రతి కార్యకర్త పనిచేయాలని ఆ పార్టీ కన్వీనర్ వాల్దాస్ మల్లేశం గౌడ్ సూచించారు. చిన్న ఘనాపూర్‌లో గ్రామస్థాయి బూత్ అధ్యక్షుడు బాబాగౌడ్ అధ్యక్షతన జరిగిన సమావేశానికి మల్లేశం గౌడ్‌తో పాటు తమిళనాడు నుంచి విస్తారక్‌గా వచ్చిన జయంతి హాజరయ్యారు. సమావేశాన్ని ఉద్దేశించి వారు మాట్లాడుతూ మోదీ నేతత్వంలోని కేంద్ర ప్రభుత్వం చేపట్టిన అభివద్ధి పనులు, సంక్షేమ పథకాలపై ప్రచారం చేయాలన్నారు. మండల బీజేవైఎం అధ్యక్షుడు హరీష్ పటేల్, అంజ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

జీఓపై హర్షం

నిజాంపేట(మెదక్): జీఓ నెంబర్ 102ను రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేయడంపై జిల్లా రజక సంఘం అధ్యక్షుడు సంగు స్వామి హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన విలేకర్లతో మాట్లాడుతూ సీఎం కేసీఆర్ రజకులకు జీవనోపాధి కల్పించినందుకు రుణపడి ఉంటామన్నారు. ఆసుపత్రి, గురుకుల పాఠశాల, రెసిడెన్సియల్ కళాశాలలో వాషింగ్ గురించి రజక సొసైటీలకు కేటాయించాలని జీఓ102ను విడుదల చేశారని పేర్కొన్నారు.

మురుగు నీరు ఇళ్లలోకి వస్తుందని రాస్తారోకో



రాస్తారోకో చేస్తున్న కాలనీవాసులు

రామాయంపేట(మెదక్): మురుగునీరు ఇళ్లలోకి వస్తుందని కాలనీవాసులు సోమవారం రామాయంపేట, సిద్దిపేట రహదారిపై రాస్తారోకో చేపట్టారు. మున్సిపల్ కౌన్సిలర్ చిలుక గంగాధర్ ఆధ్వర్యంలో మహిళలు, పురుషులు గంటపాటు రోడ్డుకు అడ్డంగా బైఠాయించారు. మురుగు కాల్వ నిర్మాణలోపంతో చిన్నపాటి వర్షానికే మురుగునీరు ఇళ్లలోకి వస్తుందని కాలనీవాసులు ఆందోళన వ్యక్తంచేశారు. ఈ సందర్భంగా మున్సిపల్ కౌన్సిలర్ గంగాధర్ మాట్లాడుతూ ఈవిషయమై మున్సిపాలిటీ సిబ్బంది పట్టించుకోవడంలేదని ఆరోపించారు. ఎస్ఐ రంజిత్ సంఘటనా స్థలానికి చేరుకొని వారికి నచ్చచెప్పి ఆందోళన విరమింపజేశారు.

ఘనంగా గురుపౌర్ణమి పూజలు



మెదక్ మున్సిపాలిటీ: సాయిబాబా ఆలయంలో ఎమ్మెల్యే పూజలు



నర్సాపూర్: జడ్జిని సన్మానిస్తున్న ఆలయ పూజారి తదితరులు

మెదక్ మున్సిపాలిటీ: గురుపౌర్ణమి పురస్కరించుకొని సోమవారం మెదక్ పట్టణంలోని సాయిబాబా ఆలయంలో ఎమ్మెల్యే పద్మాదేవేందర్‌రెడ్డి పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ పూజారులు ఎమ్మెల్యేను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ మాజీ వైస్‌చైర్మన్ రాగిఅశోక్, కౌన్సిలర్లు ఆర్కెశ్రీనివాస్, లింగారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

నర్సాపూర్‌లో..

నర్సాపూర్: ఉదయం నుంచి ఆలయ పూజారి ప్రకాష్‌పంతులు పూజలు నిర్వహించారు. జూనియర్ సివిల్ జడ్జి కె అనిత ప్రత్యేక పూజలు చేశారు. మున్సిపల్ చైర్మన్ మురళీయాదవ్ తదితరులు పాల్గొన్నారు.

బగలాముఖి శక్తిపీఠంలో..

శివ్వంపేట(నర్సాపూర్): బగలాముఖి శక్తిపీఠంలో వేదపండితులు బగలముఖి ఉపాసకులు శాస్త్రుల వెంకటేశ్వరశర్మ పూజలు, అభిషేకం నిర్వహించారు. హైకోర్టు న్యాయవాధి, బగలాముఖి ట్రస్ట్ సభ్యులు శివకుమార్‌గౌడ్, అన్నదానం నిర్వహించారు. కామారెడ్డికి చెందిన భార్గవి శ్రీనివాస్ దంపతులు రూ.51వేలు విరాళం అందచేశారు. జెడ్పీటీసీ పబ్బ మహేష్‌గుప్తా, సర్పంచ్ శ్రీనివాస్‌గౌడ్, ఉసర్పంచ్ పద్మ తదితరులు పాల్గొన్నారు.



శివ్వంపేట:వెంకటేశ్వరశర్మను సన్మానిస్తున్న దృశ్యం

చిన్నశంకరంపేటలో

చిన్నశంకరంపేట(మెదక్): ఆలయ కమిటీ నిర్వాహకులు జాల శ్యామ్, దర్జి శివుడు, రాధాకిషన్, రైతు సమన్వయ సమితి మండల అధ్యక్షుడు లక్ష్మారెడ్డి తదితరులు పూజలో పాల్గొన్నారు.

ఉపాధ్యాయుడికి షోకాజ్ నోటీస్

సాక్షి ఎఫెక్ట్..

రేగోడ్(మెదక్): మండలంలో ఉపాధ్యాయ పోస్టులు ఖాళీగా ఉండడంతో, ఉన్న కొంత మంది ఉపాధ్యాయులు పాఠశాలకు సక్రమంగా రావల్సి ఉన్నా కొందరు డుమ్మా కొడుతున్నారన్న విమర్శలు లేకపోలేదు. ఆదివారం సాక్షి దినపత్రికలో 'బడికి తాళం'అనే కథనం ప్రచురితం అయిన విషయం తెలిసిందే. స్పందించిన సంబంధిత స్కూల్ కాంప్లెక్స్ హెచ్ఎం నర్సింహారెడ్డి పెద్దతండా పాఠ్శాల ఉపాధ్యాయుడు నరేశ్‌కు షోకాజ్ నోటీసు ఇచ్చినట్లు ఆయన 'సాక్షి'తో సోమవారం సాయంత్రం తెలిపారు.

బోధనపై దృష్టిపెట్టాలి

శివ్వంపేట(నర్సాపూర్): శివ్వంపేట ఉన్నత పాఠశాలలో ఉపాధ్యాయుల పరస్పర దూషణ అనే కథనం సాక్షి దినపత్రికలో ఆదివారం ప్రచురితం అయింది. దీంతో సోమవారం ఎంఈఓ బుచ్చానాయక్ ఉన్నత పాఠశాలలోని ఉపాధ్యాయులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఉపాధ్యాయులు అంకితభావంతో విధులు నిర్వహించాలని, వ్యక్తిగత, పరస్పర దూషణలు చేసుకోవద్దన్నారు. సమన్వయంతో విధులు నిర్వహించాలని చెప్పారు. సెల్‌ఫోన్లు కార్యాలయలో ఉంచి విద్యబోధన చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో హెచ్ఎం రమేష్ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



శివ్వంపేట పాఠశాలలో సమావేశంలో ఎంఈఓ బుచ్చానాయక్

పీహెచ్‌సీ పరిశీలన

అల్లాదుర్గం(మెదక్): 'ఆస్పత్రిలో రోగుల అవస్థలు'అనే శీర్షికతో ఆదివారం సాక్షి దినపత్రికలో వార్త ప్రచురితం అయ్యింది. అల్లాదుర్గం ఆరోగ్య కేంద్రం మరమ్మత్తులకు రూ.30లక్షల నిధులు మంజూరు చేయగా పనులు నత్తనడకసాగుతున్నాయి. మరుగుదొడ్ల తలుపు తొలగించి పనులు నిలిపి వేయడంతో మహిళ రోగులు పడుతున్న అవస్థలను సాక్షి వెలుగులోకి తెచ్చింది. ఈ వార్తకు స్పందించిన పంచాయతీరాజ్ శాఖ ఈఈ సత్యనారాయణ సోమవారం అల్లాదుర్గం ఆరోగ్యం కేంద్రం మరమ్మత్తు పనులు పరిశీలించారు. పనుల వివరాలను డాక్టర్‌తో మాట్లాడి తెలుసుకున్నారు. కాంట్రాక్టర్ నిర్లక్ష్యంపై ఆగ్రహం వ్యక్తం చేశారు. రెండు రోజుల్లో మరుగుదొడ్ల పనులు, శ్లాబ్ రూఫ్ పనులు పూర్తి చేయాలని ఆదేశించారు.

బాసర ట్రిపుల్ ఐటీకి తొమ్మిది మంది ఎంపిక



నక్షత్ర | మల్లేశ్వరీ | శివచరణ్ | అక్షిత | నవ్యశ్రీ



అక్షయ | వంశిక | వి జశ్వంత్ | సాయికిరణ్

రేగోడ్(మెదక్): మోడల్ స్కూల్ నుంచి బాసర ట్రిపుల్ ఐటికీ ముగ్గురు విద్యార్థులు ఎంపికైనట్లు పాఠశాల ప్రిన్సిపాల్ జయప్రకాశ్ సోమవారం తెలిపారు. నక్షత్ర, మల్లేశ్వరి, శివచరణ్‌లను అభినందించారు.

శివ్వంపేటలో..

శివ్వంపేట(నర్సాపూర్): గోమారం ఉన్నత పాఠశాలకు చెందిన ముగ్గురు విద్యార్థులు బాసర ట్రిబుల్ ఐటికి ఎంపిక అయ్యారు. అక్షిత, నవ్యశ్రీ, వంశికలను ఎంఈఓ బుచ్చానాయక్, మండల సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షురాలు లావణ్యరెడ్డి, గారమస్తులు, తదితరులు అభినందించారు.

చిన్నశంకరంపేటలో..

చిన్నశంకరంపేట(మెదక్): చిన్నశంకరంపేట మోడల్ స్కూల్ నుంచి ముగ్గురు విద్యార్థులు ఎంపికయ్యారు. వి.జశ్వంత్, సిహెచ్.సాయికిరణ్, జి.అక్షయ ఎంపికై నట్లు ప్రిన్సిపాల్ శ్రీదేవి తెలిపారు. ఎంపికైన విద్యార్థులను ప్రిన్సిపాల్‌తో పాటు ఇతర సిబ్బంది అభినందించారు.

సంక్షిప్త వార్తలు

◆ నేడు కరెంటు సరఫరాలో అంతరాయం

నర్సాపూర్: నర్సాపూర్‌లోని 132/33కెవి సబ్ స్టేషన్‌లో మెయింటెనెన్స్ పనులు చేపట్టనున్నందున పలు గ్రామాలకు కరెంటు సరఫరా నిలిపేస్తున్నట్లు మండల విద్యుత్తు ఏఈ రాజ్‌కుమార్ చెప్పారు. ఆవంచ, మూసాపేట, కాగజ్‌మద్దూర్, సబ్ స్టేషన్ల పరిధిలోని గ్రామాలకు మంగళవారం ఉదయం 10 గంటల నుంచి సాయంత్రం 4 గంటల వరకు అంతరాయం కల్గుతుందని తెలిపారు.

◆ నైట్‌హాల్ట్ బస్సు నడపాలి

రేగోడ్(మెదక్): మెదక్ డిపో నుంచి రేగోడ్‌కు నైట్ హాల్ట్ బస్సు నడపాలని కోరుతూ సోమవారం కలెక్టర్‌కు వినతిపత్రాన్ని అందజేసినట్లు కాంగ్రెస్ గ్రామ అధ్యక్షుడు శంకరప్ప తెలిపారు. బస్సు సర్వీసును పునరుద్ధరించాలని వినతి పత్రంలో కోరారు.

◆ వైభవంగా కుంకుమార్చన

పెద్దశంకరంపేట(మెదక్): పేటలో ఆషాఢమాసం సందర్భగా శ్రీ రుక్మిణీ విఠలేశ్వరాలయంలో ఉత్సవాలు వైభవంగా కొనసాగుతున్నాయి. సోమవారం ఆలయంలో కుంకుమార్చన వేడుకలను ఘనంగా నిర్వహించారు.

◆ ఆర్థిక సాయం

పాపన్నపేట(మెదక్): పాపన్నపేటలో ఇటీవల మరణించిన దోమకొండ దుర్గారెడ్డి కుటుంబానికి మండల రెడ్డి సంఘం నాయకులు సోమవారం రూ.19వేలు ఆర్థిక సహాయం అందించారు. ఈ కార్యక్రమంలో మండల శాఖ అధ్యక్షుడు శేష శయనారెడ్డి, గౌరవ అధ్యక్షుడు నరేందర్‌రెడ్డి, కోశాధికారి గోపాల్ రెడ్డి, సిద్ధిరాంరెడ్డి, పాల్గొన్నారు.

◆ బహిరంగ సభకు తరలిన నాయకులు

నర్సాపూర్: బీజేపీ బహిరంగ సభకు నర్సాపూర్‌కు చెందిన నాయకులు తరలివెళ్లారు. పార్టీ కార్యవర్గ సభ్యుడు మురళీయాదవ్, ఓబీసీ మోర్చా జిల్లా అధ్యక్షుడు రమేష్‌గౌడ్, రాష్ట్ర అధికార ప్రతినిధి పెద్ద రమేష్‌గౌడ్, నియోజకవర్గ కన్వీనర్ మల్లేష్‌గౌడ్ బుచ్చేష్‌యాదవ్ తదితరులు వెళ్లారు.

◆ ఎంపీ ప్రభాకర్‌రెడ్డిని కలిసిన ఆలయ కమిటీ సభ్యులు

చేగుంట(తూప్రాన్): చేగుంటకు చెందిన మహంఖాళీ అలయకమిటీ సభ్యులు, సర్పంచుల ఫోరం మండల అధ్యక్షుడు శ్రీనివాస్ ఆధ్వర్యంలో సోమవారం ఎంపీ ప్రభాకర్‌రెడ్డిని మర్యాద పూర్వకంగా కలిసినట్లు తెలిపారు. ఆలయ నిర్మాణం ముగింపు దశకు చేరుకున్న సందర్భంగా ఎంపీ సాయం కోరారు. సానుకూలంగా స్పందించిన ఆయన ఆలయ అభివృద్ధికి నిధులు మంజూరు చేయిస్తానని హామీ ఇచ్చినట్లు ఉత్సవ కమిటీ సభ్యులు తెలిపారు. మండలశాఖ అధ్యక్షుడు వెంగళరావ్, డిష్ రాజు, సిద్ధిరాములు, రాజేశ్, రవి, వెంకటేశం తదితరులు పాల్గొన్నారు.

◆ బ్యాంక్‌లో కొనసాగుతున్న రద్దీ

శివ్వంపేట(నర్సాపూర్): శివ్వంపేటలోని ఇండియన్ బ్యాంక్ ఖాతాదారుల రద్దీ కొనసాగుతోంది. రైతుబంధు, ధాన్యం అమ్మకం, పింఛన్ డబ్బులు లబ్ధిదారుల ఖాతాల్లో జమ కావడంతో డబ్బులు తీసుకునేందుకు పెద్ద ఎత్తున ఖాతాదరులు వస్తున్నారు. ఈ విషయం గురించి బ్యాంకు మేనేజర్ లక్ష్మీ దృష్టికి తీసుకెళ్లగా ఒకేసారి డబ్బులు తీసుకునేందుకు జనం వస్తుండడంతో రద్దీ పెరిగిందన్నారు. దీన్ని తగ్గించేందుకు ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేస్తామన్నారు.

◆ రాహుల్ గాంధీ చిత్రపటానికి క్షీరాభిషేకం

తూప్రాన్: కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన వెంటనే వృద్ధులకు, వితంతువులకు రాహుల్ గాంధీ రూ.4 వేల పింఛన్ మంజూరు చేస్తామని ఖమ్మం సభలో ప్రకటించిన నేపథ్యంలో తూప్రాన్ పట్టణ కేంద్రంలో పట్టణ శాఖ ఉపాధ్యాక్షుడు రాహుల్ గాంధీ చిత్రపటానికి వృద్ధులతో కలిసి సోమవారం క్షీరాభిషేకం చేశారు. ఈ కార్యక్రమంలో పట్టణ శాఖ ఉపాధ్యాక్షుడు శ్రీకాంత్ రెడ్డి, శ్యాంకుమార్ రెడ్డి, అనిల్, నిశాంత్, ముత్యం, పోచమ్మ కాంగ్రెస్ కార్యకర్తలు పాల్గొన్నారు.

◆ సమస్యలు పరిష్కరించాలి

మెదక్‌జోన్: గ్రామ పంచాయతీ కార్మికుల సమస్యలు పరిష్కరించాలని సీఐటీయూ జిల్లా కోశాధికారి నర్సమ్మ పేర్కొన్నారు. సోమవారం మెదక్ మండలం ఇన్‌చార్జి ఎంపీడీఓ ప్రవీణ్‌కు సమ్మె నోటీస్ అందజేశారు. అనంతరం సమ్మె పోస్టర్ విడుదల చేశారు. పద్మారావు, శేకులు, నవీన్, నర్సింలు, లింగయ్య, సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

◆ 'పీఆర్సీ కమిటీని నియమించాలి'

మెదక్‌జోన్: పీఆర్సీ కమిటీని నియమించాలని టీపీటీఎఫ్ జిల్లా అధ్యక్షుడు సంగయ్య పేర్కొన్నారు. సోమవారం మెదక్‌లో టీపీటీఎఫ్ జిల్లా కమిటీ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఏపీలో చేపట్టిన విధంగా ప్రమోషన్లను, బదిలీలను చేపట్టాలన్నారు.